TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 178 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.23.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మంత్రి కొండా సురేఖ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





మంత్రి కొండ సురేఖకు పుష్పగుచ్చి అందించి స్వాగతం పలికిన కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా జనవరి 22 అమృత తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర న్యాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలికిన వారిలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, డీఎఫ? సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్నకళ్యాణి, తదితరులు ఉన్నారు.



పోలీసుల వందన స్వీకారం తీసుకుంటున్న మంత్రి

## కేస్లాపూర్ నాగోబను దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





నాగోబా స్వామికి పూలమాల వేస్తున్న మంత్రి కుండ సురేఖ పక్కన శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేస్లాపూర్ నాగోబ దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని నాగోబ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి గారికి పూజారులు, మెస్రం వంశీయులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో నాగోబ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని మంత్రి ప్రార్థించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి, ఆదివాసీల సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన కేస్లాపూర్ నాగోబ క్షేత్రం విశిష్టత అపూర్వమని పేర్కొన్నారు. నాగోబ జాతర సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, వారికి అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మర్మట్, అధికారులు, మెస్రం వంశీయులు, భక్తులు పాల్గొన్నారు.

## దేవ్ గూడలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి: అధికారులకు ఆదేశాలు





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దేవ్‌గూడ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామస్థులతో నేరుగా ముచ్చటించిన ఉప ముఖ్యమంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, అంగన్‌వాడీ కేంద్రం పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

ఇళ్ల నిర్మాణాలు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

గ్రామంలోని అంగన్?వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి, అక్కడ పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్యా సదుపాయాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.

ప్రజలతో ముఖాముఖి

గ్రామస్థులతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి, వారి సమస్యలను స్వయంగా విన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు.

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, నిధుల విడుదల, మౌలిక వసతుల కల్పన విషయాల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, పి.ఓ. ఐటిడిఏ యువరాజ్ మర్మాట్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంటనే అమ్మాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని వెంటనే అమ్మాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగులో ఉపయోగపడే పనిముట్లను వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగం చేయాలని సూచించారు. టీజీ సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులకు సకాలంలో అందించాలని ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో టీజీ ఆయిల్ ఫెడ్, మార్క్‌ఫెడ్, విత్తనోత్పత్తి సంస్థ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. అందులో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేశ్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థల ఎమ్‌డీ యాస్మిన్ బాషా, అధికారులు పాల్గొన్నారు. సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం ఆశించిన స్థాయిలో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్, ఆసిఫాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని ప్రయివేటు ఆయిల్ పామ్ కంపెనీలకు సంబంధించిన జోన్లను ఇప్పటికే రద్దు చేసి ఆయిల్ ఫెడ్ సంస్థకు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. నిర్ధిష్ట లక్ష్యాలను చేరుకోవడంలో ఆయిల్ ఫెడ్ సంస్థ కూడా విఫలమైతే ఆ సంస్థకు సంబంధించిన జోన్లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ విస్తరణ కోసం అవసరమైన చోట ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉద్యోగులను చేర్చుకోవాలని సూచించారు. సాగు కోసం చేసే ఖర్చును తగ్గించడానికి అన్ని అవకాశాలనూ పరిశీలించాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ వ్యర్థాల నుంచి ఉప ఉత్పత్తుల తయారీకి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కల్లూరు గూడెం, బీచుపల్లి ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## ప్రజా భవన్ లో భోజనానికి రండి

### నేను రెండుసార్లు వచ్చాను, మీరు నాకు భోజనం పెట్టారు నాతో పాదయాత్రలో నడిచారు

### గంగుబాయితో ఆవిడ గ్రామంలో ముఖాముఖి నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



ప్రజలతో కలిసి చేయి చేయి పట్టుకొని పలకరిస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృశ్యం

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం గత టిఆర?స్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీఎల్పీ నేతగా నాడు భట్టి విక్రమార్క పీపుల్ స్పాట్స్ పేరిట పాదయాత్ర చేశారు. ఆ క్రమంలో అనేక గ్రామాలు తిరిగారు. గ్రామస్తులతో కూర్చొని మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు, పాదయాత్ర సందర్భంగా ఆయా గ్రామస్తులు భట్టి విక్రమార్కతో అడుగులో అడుగు వేశారు. ప్రజా ప్రభుత్వం వస్తుంది మళ్లీ రావాలని నాడు దీవించి పంపారు. వారి దీవెనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజల విజ్ఞప్తులను ప్రత్యేకంగా నమోదు చేసుకున్న డిప్యూటీ సీఎం వాటిని దాదాపు పరిష్కరించారు. ఈ నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపేందుకు తిరిగి తాను పాదయాత్ర ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా తాను పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం దేవుగూడ గూడెంలో లక్ష్మీబాయి, గంగు భాయ్ తనకు ఆనాడు భోజనం పెట్టడమే కాదు, తనతో పాటు కొన్ని కిలోమీటర్ల మేర నడిచారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తిరిగి ఆ గూడానికి వెళ్లారు. వారందరినీ పిలిచి పక్కన కూర్చోబెట్టుకుని నాటి ఫోటోలు చూపిస్తూ ఆనాటి విషయాలను గుర్తు చేశారు. తాను కూర్చున్నది, వారు చెప్పిన సమస్యల గురించి ప్రస్తావించారు. ఇళ్ల సమస్య, డ్రైనేజీ వాటర్ సమస్య, పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలను, విద్యుత్ పరిష్కరించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులతో కలిసి ఆయన గూడెం గ్రామస్తులతో భేటీ అయ్యారు ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, పిఎసిఎస్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోజు పాదయాత్రలో నాకు గంగుబాయి, లక్ష్మీ భాయ్ ఇద్దరు భోజనం పెట్టారు నా చేతిలో చేయి వేసి కొన్ని కిలోమీటర్లు నడిచారు, ప్రభుత్వం వస్తుందని ఆశీర్వదించి పంపారు. వారు ఆశీర్వదించినట్టుగా ప్రజా ప్రభుత్వం వచ్చింది వారిద్దరిని హైదరాబాదులో నేను ఉంటున్న ప్రజాభవన్ కు భోజనానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాను. వారు హైదరాబాద్ కు వచ్చేందుకు, తిరిగి వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని తెలిపారు.

## ముగిసిన దావోస్ పర్యటన

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్విట్జర్లాండ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ పారిశ్రామిక సదస్సు గురువారం ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు మూడు రోజుల ఈ సదస్సులో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆవిష్కరించిన విజన్-2047 డాక్యుమెంట్ ను విస్తృత ప్రచారం కల్పించడంలో సీఎం నేతృత్వంలోని బృందం సక్సెస్ అయ్యింది. ఈ వేదికపై పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తీకరణ చేశాయి. రాష్ట్ర ప్రభుత్వంతో పలు ఒప్పందాలు చేసుకున్నాయి. దావోస్? పర్యటన ముగియడంతో సీఎం రేవంత్ రెడ్డి జ్యూరిచ్ వెళ్లి అక్కడి నుంచి అమెరికాకు వెళ్తారు. మంత్రుల బృందం దావోస్ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైంది. దావోస్ లో రాష్ట్ర బృందం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సుస్థిరాభివృద్ధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి పలు సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి 12 ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు.



మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అధికారుల బృందం సందర్భాన్ని బట్టి వేర్వేరుగా పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు.

ఏఐ ఇన్నోవేషన్ హబ్

తెలంగాణ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఇన్నోవేషన్ హబ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఏఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో పియర్సన్ సంస్థ తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలాగే జార్జ్‌టౌన్ యూనివర్సిటీకి చెందిన ఏఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం

# కేస్లాపూర్ జాతరలో 'నాగోబా దర్బార్'

## ఆదివాసీల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



ప్రజా దర్బార్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండ సురేఖ



ప్రజా దర్బార్ కు హాజరైన ప్రజలు



మంత్రి కొండ సురేఖకు జ్ఞాపికను అందజేస్తున్న అటవీశాఖ అధికారులు



నృత్యం చేస్తున్న చిన్నారుల దృశ్యం

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రసిద్ధ నాగోబా జాతర సందర్భంగా నిర్వహించిన 'నాగోబా దర్బార్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగోబా దేవతను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, ఎస్పీ అఖిల్ మహాజన్, మేస్రం వంశీయులు మంత్రికి సాదర స్వాగతం పలికారు. మేస్త్రం వంశీయులు, అధికారులు మంత్రిని శాలువాలతో సత్కరించి నాగోబా చిత్రపటాన్ని అందించారు.

నాగోబా జాతర గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక

అనంతరం నిర్వహించిన నాగోబా దర్బార్లో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, నాగోబా జాతర భారతదేశంలో ఆదివాసీలు నిర్వహించే పండుగల్లో రెండవ అతిపెద్ద జాతర అని పేర్కొన్నారు. ఈ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆదివాసీలు, ప్రజలందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి, సమ్మక్క, సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి రూ. 22 కోట్లు

నాగోబా దేవాలయ సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనతో పాటు ఆలయ పరిసరాల అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగించనున్నట్లు తెలిపారు. నాగోబా చరిత్ర, విశిష్టత, సాంప్రదాయాలను మంత్రి వివరించారు.

ఆలయ సిబ్బందికి ప్రభుత్వ వేతనాలు

ధూప, దీప, నైవేద్యం పథకం కింద నాగోబా ఆలయంలో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బందికి ప్రభుత్వం తరపున వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయంలో సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గిరిజన సంప్రదాయ దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందన్నారు.

1942 నుంచే కొనసాగుతున్న దర్బార్ -- సమస్యల పరిష్కారమే ఉద్దేశ్యం

1942 నుంచి కొనసాగుతున్న నాగోబా దర్బార్ ప్రధాన ఉద్దేశ్యం ఆదివాసీల అర్జీల పరిష్కారమేనని మంత్రి స్పష్టం చేశారు. అటవీ భూముల సమస్యలు, పోడు భూముల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. అటవీ ప్రాంతాలు రహదారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్?కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అలాగే రూ. 13 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, పోడు భూముల సర్వే వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఆదివాసీ తెగల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 16,405 ఇండ్లు మంజూరు చేశామని, ఇందుకోసం రూ. 156 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. పీవీటీజీ కుటుంబాలకు ప్రత్యేకంగా 639 ఇండ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఆదివాసీ కనకరాజు కు పద్మశ్రీ లభించింది అని తెలిపారు. ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెందూర్ శాంతాబాయికి ఆహ్వానం లభించిందని వివరించారు.


ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు, ఆర్ఓఎఫ్ఆర్ (ROFR) పట్టాల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో విద్యా, వైద్యం, రవాణా సౌకర్యం వంటి సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ చర్యలు తీసుకుంటుందని వివరించారు.

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆదివాసీల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తండాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అనంతరం ఆర?ఎఫ?ర్ పట్టాలను గిరిజనులకు మంత్రి, కలెక్టర్ అందజేశారు. అలాగే అటవీశాఖ కు సంబంధించి పాటల సీ డి ని మంత్రి ఆవిష్కరించారు. అంతకుముందు దర్బార్లో గిరిజన, ఆదివాసి చిన్నారులు చేసిన నృత్యాలు, భద్రాచలం, మధ్యప్రదేశ్ నుండి వచ్చిన ఆదివాసిల సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, పోలీస్ శాఖ అధికారులు, సర్పంచ్ మెస్రం తుకారం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మేస్రం వంశీయులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశానికి హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జనవరి 26 న జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై, బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పర్యాటక శాఖ స్పాన్సర్ షిప్ తో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జాతీయ పండుగను విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రధాన వేడుకలు జరిగే మైదానంలో స్టేజ్ నిర్మాణం, టెంట్లు, సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులచే ప్రదర్శించబడే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించేలా ఉండాలని సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితాను పారదర్శకంగా రూపొందించి, ప్రశంసా పత్రాల పంపిణీకి సిద్ధం చేయాలని, ప్రగతి నివేదికలను శాఖల వారీగా అధికారులు రేపట్లోగా డీపీఆర? కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. అనంతరం బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పర్యాటక శాఖ స్పాన్సర్ షిప్ తో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తూ అన్ని ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పకడ్బందీగా పనులు చేపట్టి, విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏవో వర్ణ, డీపీఆర్వో విష్ణువర్ధన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, సంక్షేమ శాఖల అధికారులు మిల్కా, రాజలింగం, సునీత, ఈడి మనోహర్, జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం

హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ మండిపడ్డారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ ఇంటింటికి బాకీ పడ్డ గ్యారెంటీ కార్డులను మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడారు గత బిఆర?స్ పాలనలోనే హుస్నాబాద్ అభివృద్ధి జరిగిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అభివృద్ధిని మరిచిందన్నారు. అమలు గాని హామీలు ఇచ్చి ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చి భద్రంగా ఉంచుకోవాలని చెప్పి నమ్మబలికి గద్దె నెక్కిందన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ఉచిత బస్సు తోటి సరిపుచ్చుకుని మిగతా హామీలు తుంగలో తొక్కారన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు అడిగే నైతిక హక్కు లేదని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు . గత ప్రభుత్వ హయాంలోనే హుస్నాబాద్ పట్టణం, నియోజకవర్గం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు.

# మండల సర్పంచులకు సన్మానం

స్వయంగా వారి గ్రామాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్న డాక్టర్ దేవేందర్ రెడ్డి

ఫిబ్రవరి 8న దేవేందర్ రెడ్డి హాస్పిటల్ తరఫున నర్సాపూర్ జి మండల కేంద్రంలో మేఘ వైద్య శిబిరం నిర్వహిస్తాం.....

అనారోగ్యంతో బాధపడుతున్న పేదవారు వైద్య శిబిరంలో పాల్గొనాలి....



ఆర్లి కే గ్రామపంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించిన డాక్టర్ దేవేందర్ రెడ్డి,



భామ్ని బి గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించిన డాక్టర్ దేవేందర్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జనవరి 22 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లను గ్రామాల వారిగా నందన్,బామ్ని,తురాటి,చాక్ పల్లి,అర్లి(కె), రాంపూర్ గ్రామ సర్పంచులను, ఉపసర్పంచ్ లను వార్డ్ మెంబర్లను డాక్టర్ ఏనుగు దేవేందర్ రెడ్డి, తన హాస్పిటల్ తరఫున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. రాబోయే ఫిబ్రవరి 8 న దేవేందర్ రెడ్డి, హాస్పిటల్ తరుపున మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరాన్ని ఉచితంగా నిర్విస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న పేదవారికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ముందుకు రావడం జరిగిందని అన్నారు. దేవేందర్ రెడ్డి, హాస్పిటల్ తరఫున నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని మీ అందరి సహకారంతో విజయవంతం చేయాలని కోరడం జరిగింది

# ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

తన సొంత డబ్బులతో పాఠశాలకు విరాళంగా ఎల్ఈడీ లైట్లను సర్పంచ్ ఉప సర్పంచ్ కు అందజేసిన లోల మురళి.......

సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఈడీ లైట్ల ప్రారంభం

దాత లోలం మురళిని ఘనంగా సన్మానించిన సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్......



పాఠశాలకు అందజేయాలని సర్పంచ్ కు ఎల్ఈడీ లైట్లు అందజేస్తున్న దాత లోలం మురళి



పాఠశాలలో విద్యార్థుల కొరకు బాత్రూంల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న సంబంధిత అధికారులు

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 22 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో పాఠశాల ఆవరణలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ లైట్లను తన సొంత డబ్బులతో ప్రభుత్వ పాఠశాలకు ఏదో చేయాలన్న ఉద్దేశంతో ఎల్ఈడీ లైట్ల ను లోలం మురళి , పాఠశాలకు అందజేయడం జరిగింది గురువారం రోజు సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కొట్టయ్య చేతుల మీదగా పాఠశాలకు అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాంమోహన్, పీటి కృష్ణ , పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతను అభినందించారు. అదే సందర్భంగా పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం కోసం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ గౌరేష్, స్థలాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా టాయిలెట్ల నిర్మాణం ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగ రెడ్డి, లోలం మురళి, ఎస్.కె మిన్ను,, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి తమ మద్దతును తెలిపారు. గ్రామ విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, దాతలు కలిసి పనిచేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# అగ్ని వీర్ లో ఉద్యోగాలు పొందిన యువకులు

వారిని ఘనంగా సన్మానించిన ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్ రావు పటేల్......



అగ్ని వీర్ లో ఉద్యోగాలు పొందిన యువకులను సన్మానిస్తున్న ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్రావు పటేల్



నిర్మల్ జిల్లా భైంసా జనవరి 22 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలో ఉన్న భైంసా జీన్నింగ్ మరియు ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ లో ఇటీవల విడుదలయిన (ఇండియన్ Navy SSR మరియు, SSC GD కాన్స్టేబుల్ ముధోల్ నియోజకవర్గం నుండి 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైన యువతరంగ్ డిఫెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు లి ప్రజా ట్రస్ట్ చైర్మన్ మొహనరావు పటేల్ పటేల్ చేతుల మీద ఘనంగా సన్మానించడం జరిగింది విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులు చేతుల్లో ఉంది కాబట్టి ఈ చిన్న వయసులో దేశ రక్షణలో పాలుపంచుకుంటున్న మన ముధోల్ నియోజకవర్గ ముద్దుబిడ్డలైన విద్యార్థులకు, మరియు కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# భైంసా డివిజనల్ అధికారిగా రాజేష్ మీన ఐపీఎస్

మర్యాదపూర్వకం కలిసి సన్మానించిన బుద్ధ అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు.



భైంసా డివిజనల్ అధికారి రాజేష్ మీన ఐపీఎస్ గారిని ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం




సీఐ ప్రవీణ్ కుమార్ గారిని మర్యాదపూర్వ కలిసి సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా భైంసా జనవరి 22 అమృత్ తెలంగాణ భైంసా డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా ఐపీఎస్,ను సీఐ ప్రవీణ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన సోషల్ మూవ్ మెంట్ బుద్ధా అంబెద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ" సభ్యులు అడ్వైజర్ గిరిధర్ జంగ్మె, గంగాధర్ జాడే అధ్యక్షులు న్యాయవాది దేవిదాస్ హస్డే, ప్రధాన పాల్గొన్నారు కార్యదర్శి లక్ష్మణ్ హాట్టేరావులి, కోశాధికారి రాజారాం పాల్గొన్నారు

# దివ్యంగుల ఉపకారణల కోసం దరఖాస్తుల స్వీకరణ



దివ్యాంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాక్పల్లి సురేందర్

నిర్మల్ జిల్లా సారంగాపూర్ జనవరి 22 : అమృత్ తెలంగాణ 2024 – 2025 ఆర్థిక సంవత్సరనికి గాను నిర్మల్ జిల్లా లో మంజూరు అయిన దివ్యంగుల ఉపకారణాలకోసం అర్హులైన దివ్యంగులు దరఖాస్తు లు చేసుకోవాలని స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాకు కేటాయించిన ఉపకారణాలు మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు (9 ), హై బ్రిడ్ విల్ చైర్లు (2 ), ల్యాప్ టపులు ( 7 ), ట్యాబ్ లు ( 9 ) ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి 30 వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా బ్ దరఖాస్తులు చేసుకోవాలని అని అయన అన్నారు. మరిన్ని వివరాలకు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫ్ 17 ఉన్న సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలి.

# ఉద్యోగాలు సాధించిన యువతరంగ్ డిఫెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు

## మోహన్ రావు పటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం.







హైదరాబాద్ అమృత్ తెలంగాణ జనవరి 22: ఇటీవల విడుదలయిన అగ్నివీర్, ఎస?స్ సి జిడి ఫలితాలలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు మోహన్ రావు పటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈరోజు స్థానిక భైంసా పట్టణంలో ఉన్న భైంసా జీన్నింగ్ మరియు ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ లో ఇటీవల విడుదలయిన (ఇండియన్ నేవీ,ఎసఎర్ మరియు, ఎసస్ సి జిడి, కాన్స్టేబుల్ ముధోల్ నియోజకవర్గం నుండి 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైన యువతరంగ్ డిఫెన్సి జూనియర్ కళాశాల విద్యార్థులకు మన ప్రియతమ నేత, మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటిల్ చేతుల మీద సత్కారం చేయడం జరిగింది విద్యార్థులను ఉద్దేశించి దేశ భవిష్యత్తు విద్యార్థులు చేతుల్లో ఉంది కాబట్టి ఈ చిన్న వయసులో దేశ రక్షణలో పాలుపంచుకుంటున్న మన ముధోల్ నియోజకవర్గ ముద్దుబిడ్డలైన విద్యార్థులకు, మరియు కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేయడం, జరిగింది. ఇప్పటివరకు గత 11సంవత్సరాలనుండి 1650 కి పైగా విద్యార్థులను డిఫెన్స్ రంగాలలో ఉద్యోగులుగా తీర్చిదిద్దిన విద్యా సంస్థ యువతరంగ్ జూనియర్ కాలేజ్, డిఫెన్స్ అకాడమీ అని సంస్థ డైరెక్టర్లు నవీన్ కుమార్, గంగా ప్రసాద్, దీ సాగర్ గౌడ్, సత్తన్న, జైపాల్ చౌదరి తెలిపారు..

# నిందితులను పట్టుకుంటే నగదు బహుమతి. సి ఐ అనిల్ కుమార్



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 22: మెట్ పల్లి పట్టణంలో మొన్న ధోభీ ఘాట్ వద్ద జరిగిన వన్నెల గంగు వన్నెల రవి కుమార్ పై దాడి చేసి నగలు ఎత్తుకెళ్లిన దుండగుల పోటో లను సి సి కెమరాలను పరిశీలించి నిందితుల పోటో లను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నిందితులను పట్టించిన వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని సి ఐ అనిల్ కుమార్ అన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించేటప్పుడు తమ బంగారు ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

# జగిత్యాలలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి

## ప్రభుత్వానికి ప్రవాస భారతీయుడు వద్దేపల్లి గంగాధర్ విజ్ఞప్తి



జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 22:జగిత్యాల జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు, జగిత్యాల వాసి వద్దేపల్లి గంగాధర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచీకరణ కాలంలో ఉద్యోగాల కోసం గ్రామాల నుంచి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి అనివార్యంగా మారిందని, ఈ పరిస్థితిని మార్చాలనే ఆలోచనతోనే తాను ముందుకొచ్చినట్లు ఆయన తెలిపారు.గత 30 ఏళ్లుగా అమెరికాలో నివసిస్తున్న వద్దేపల్లి గంగాధర్ యాక్సియోస్ ఇంటర్నేషనల్ టెక్నాలజీ సంస్థకు సీఈవోగా వ్యవహరిస్తూ ఇండియా, అమెరికా, కెనడాల్లో కంపెనీలు స్థాపించి వందల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న విజయవంతమైన పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. అయినప్పటికీ, తన జన్మస్థలం జగిత్యాల అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న అనురాగం ప్రత్యేకంగా కనిపిస్తుందని చెప్పారు. తన మనసంతా పుట్టిన గడ్డపైనే ఉందని, అక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జగిత్యాల ప్రాంతంలో ఐటీ హబ్ ఏర్పాటు చేస్తే, ఇక్కడి యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్?, బెంగళూరు వంటి దూర నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని వద్దేపల్లి గంగాధర్ అన్నారు. సొంత గ్రామాల్లోనే ఉంటూ భార్యా పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి జీవిస్తూ ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తే అధిక ఖర్చులు, నివాస సమస్యలు, జీతం సరిపోకపోవడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, జిల్లా కేంద్రాల్లో ఐటీ హబ్‌లు ఏర్పడితే ఉద్యోగులు, సంస్థలు రెండింటికీ మేలు జరుగుతుందని ఆయన వివరించారు.తన వంతుగా కొండగట్టు జేఎన్టీయూ పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్?వేర్ కంపెనీని స్థాపించేందుకు సిద్ధంగా ఉన్నానని, తొలి దశలోనే 100 మందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తానని వద్దేపల్లి గంగాధర్ స్పష్టం చేశారు. ఇది మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణతో కూడిన ప్రతిపాదనగా ప్రభుత్వం పరిగణించాలని ఆయన కోరారు. ప్రభుత్వం సరైన విధాన మద్దతు, మౌలిక వసతులు కల్పిస్తే జగిత్యాల ఐటీ రంగంలో మంచి గుర్తింపు సాధించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యాపారంతో పాటు సమాజ సేవను కూడా సమానంగా భావించే వ్యక్తిగా వద్దేపల్లి గంగాధర్ తన పుట్టిన ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇది కేవలం దానధర్మం కాదని, స్థానిక యువత భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాలని ఆయన అన్నారు.

# కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరికలు.







మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 22:మెట్‌పల్లి పట్టణానికి చెందిన బీజేపీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తోట ప్రసాద్ సుమలత తమ అనుచరులతో కలిసి సుమారు 80 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించారు..కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి చెందిందో, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత తెలంగాణ పరిస్థితిని అప్పటి తెలంగాణతో పోల్చి వివరిస్తూ, రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీనే సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు..రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

## శాలువతో సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



డిప్యూటీ సీఎం శాల్వతో సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నాగోబా జాతర కు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని ఉట్నూర్ లోని కేబి కంప్లెక్స్ లో నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ , గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . కార్యక్రమంలో టీపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మావల సర్పంచ్ ధర్మపురిచంద్రశేఖర్,ఆసిఫుల్ల ఖాన్, మల్యాల కరుణాకర్, అట్ల గోవర్ధన్ రెడ్డి, అలీమ్ ఖాన్ తదితరులు ఉన్నారు

# ప్రజా దర్బార్ లో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ



ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి కొండ సురేఖ పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మంత్రి కొండ సురేఖను శాలువతో సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నాగోబా జాతర లో భాగంగా ప్రభుత్వం తరుపున నిర్వహించే ప్రజా దర్బార్ కు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజోల్, ఐటిడియే పీఓ, ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, టీపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి నాగోబాను దర్శించుకున్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . ఈ సందర్బంగా సాంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ స్వాగతం పలికిన మేస్త్రం వంశీయులు నాగోబా తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించడం జరిగింది కార్యక్రమంలో, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఆసిఫుల్ల ఖాన్, మల్యాల కరుణాకర్, అట్ల గోవర్ధన్ రెడ్డి, అలీమ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# వసంత పంచమి వేడుకలకు పటిష్ఠ బందోబస్తు



ముధోల్ :అమృత్ తెలంగాణ: రేపు బాసరలో జరగనున్న వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా వేడుకలు నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టిందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. గురువారం బాసర జిఎస?ర్ గార్డెన్ లో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడారు.వసంత పంచమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున,ఆలయ పరిసర ప్రాంతాల్లో, భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే మార్గాల్లో ప్రత్యేకంగా పోలీసు బలగాలను మోహరించనున్నట్లు తెలిపారు. భక్తులభద్రతేప్రధానలక్ష్యంగాబారికేడింగ్,క్యూలైన్లు,పార్కింగ్ ఏర్పాట్లు, లడ్డు కౌంటర్ల వద్ద రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ముందుగానే సిద్ధం చేసినట్లు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, సాదా దుస్తుల్లో పోలీసులు, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా, వెంటనే సమీప పోలీసు సిబ్బందికి లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో భైంసా, నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీనా,సాయికిరణ్,సిఐలు, ఎస? లు, పోలిస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



జన్నారం :అమృత్ తెలంగాణ: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని మండల అగ్నిమాపక అధికారి బి. శ్రీనివాస్ సూచించారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థులకు అగ్ని నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రమాద సమయంలో ఆందోళన చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు. సిలిండర్ నుంచి ఆకస్మికంగా అగ్ని జ్వాలలు తడి బొంతతో కానీ, దట్టమైన దళసరి గుడ్డతో కానీ దాన్ని కప్పి వేయాలన్నారు..మంటలు చెలరేగుతున్నప్పుడు నీరు పోయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కస్తూరి సతీశ్, అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ బరిలో హేమ హేమీలు.






మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 22: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఛైర్ పర్సన్ రిజర్వేషన్స్ ఖరారు కావడంతో మెట్ పల్లి పట్టణంలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. పట్టణ పురపాలక సంఘం ఏర్పడి దాదాపు ఇరవై ఏళ్లు పూర్తయినా అనంతరం మొట్టమొదటిసారిగా ఛైర్ పర్సన్ పదవి జనరల్ గా రిజర్వ్ కావడంతో ఆశావాహుల సంఖ్య పెరిగిపోయింది. ఇంకా నోటిఫికేషన్ విడుదల కానప్పటికి, ఫిబ్రవరి లో ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఆరెస్ మాజీ ఛైర్ పర్సన్ రాణావేన సుజాత తిరిగి 19 వ వార్డు నుండి బరిలో ఉండే అవకాశాలు కనిపించడం లేదు. 10 వ వార్డు బీసీ జనరల్ కు కేటాయించడం వల్ల మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ సైతం పోటీ చేయడం లేదు. బిఆరెస్ నుండి తాజాగా ఛైర్ పర్సన్ ఆశిస్తున్న పూదరి సుధాకర్ గౌడ్ గత ఏడాది నుండి తన పని తాను చేసుకుపోతున్నాడు. 23 వ వార్డు నుండి తిరిగి పోటీ చేస్తున్న ఒజ్జెల బుచ్చిరెడ్డి సైతం ఛైర్ పర్సన్ పై దృష్టి పెట్టాడు. బిజెపి విషయానికి వస్తే వరుసగా నాలుగు సార్లు కౌన్సిలర్ గా గెలుపొందిన చెట్లపల్లి సుఖేందర్ దంపతులకు ఎంపీ అర్వింద్ నుండి ఛైర్ పర్సన్ కి హామీ వచ్చినట్టు సమాచారం. అయితే 20 వ వార్డు తో పాటు, ఛైర్ పర్సన్ రిజర్వేషన్ కూడా అనుకూలంగా ఉండటం తో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ కూడా బరిలో ఉంటున్నట్టు వినికిడి. మరోవైపు ఛైర్ పర్సన్ ఆశిస్తున్నా మాజీ ఛైర్ పర్సన్ మైలారపు లింబాద్రి 17 వ వార్డు లో కాంగ్రెస్ లేదా బిజెపి నుండి పోటీలో ఉంటున్నారు. గతంలో బీఆరెస్ లో ఉన్న ఆయన ప్రస్తుతం ఏ పార్టీ నుండి పోటీ చేయాలో ఇంకా తేల్చుకోలేదు. ఆయన రాక కోసం బిజెపి వల వేసినట్టు సమాచారం. కాంగ్రెస్ నుండి దీర్ఘకాలికంగా ఛైర్ పర్సన్ ఆశిస్తున్నా మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం కూడా అధిష్టానం నుండి పూర్తి అండదండలు తీసుకుని ఉన్నప్పటికీ, కాంగ్రెస్ లో చివరి నిమిషం వరకు ఏమి జరుగుతుందో అన్న బెంగ కూడా పెట్టుకున్నాడు. మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నప్పటికి, ఛైర్ పర్సన్ అభర్థుల్ని మాత్రం ఇప్పటివరకు ఏ ఒక్క పార్టీ కూడా ప్రకటించలేదు. మరోపక్కా మూడు పార్టీలకు కూడా 26 వార్డుల్లో పక్కా అభ్యర్థులు కరువయ్యారు. ఒకవేళ హంగ్ వస్తే మూడు పార్టీల్లో ఏవైనా రెండు పార్టీలు చేతులు కలుపుతాయా, లేక ఇండిపెండెంట్ అభ్యర్థులు "కీలక" పాత్ర పోషిస్తారా అనేది ఎన్నికల ఫలితాలు వరకు వేచిచూడాలి.

# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభం.

"అరైవ్ అలైవ్ " భాగంగా ప్రత్యేకంగా ఆదివాసులకు డ్రైవింగ్ లైసెన్సు

ఐదు మండలాల ఆదివాసి యువతకు ప్రత్యేకంగా డ్రైవింగ్ లైసెన్స్.

ఇప్పటివరకు 400 లర్నింగ్ లైసెన్స్ పూర్తి.

50 పర్మినెంట్ లైసెన్సులు అందజేత

నార్నూర్, గాడిగుడ, సిరికొండ, బజార్హత్నూర్,

భీంపూర్ మండలాలలో మొదటి విడత లైసెన్స్ మేళా

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రత్యేకంగా ఆదివాసి యువతకు డ్రైవింగ్ లైసెన్సు అందజేయాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు మండలాల యువకులకు మొదటి విడత డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమం ప్రారంభమైనట్లు తెలిపారు. ఈరోజు స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు పలువురికి కంప్యూటర్ ఆధారిత పరీక్ష ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ అలైవ్" లో భాగంగా ఈ సంవత్సరం ఆదివాసి యువతకు ముఖ్యంగా ఐదు మండలాలు నార్నూర్, గాదిగూడ, సిరికొండ, బజార్హత్నూర్, భీంపూర్ మండలాల్లోని 400 మంది యువకులకు మొదటి విడతలో భాగంగా లర్నింగ్ లైసెన్స్ అందజేయడం జరిగిందని ఇప్పటివరకు 50 మంది యువకులకు పర్మనెంట్ లైసెన్స్ అందజేసి ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. పూర్తిస్థాయిలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ఒకవేళ ప్రమాదంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే ప్రమాద భీమ వర్తించడానికి లైసెన్సు ఉపయోగపడుతుందని తెలిపారు. లైసెన్సు ద్వారా యువతకు వాహనాన్ని నడిపే నైపుణ్యం లభిస్తుందని తెలిపారు. ఈరోజు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ స్థానిక ఆర్టీవో కార్యాలయంలో కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో కొనసాగుతున్న కంప్యూటర్ ఆధారిత లైసెన్స్ పరీక్షలను పరిశీలించారు. యువత రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఆర్టీవో కార్యాలయం ఏవో జైవంతరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనిపిస్తున్న అభివృద్ధి బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసినవే కాంగ్రెస్,బిజెపి లు చెప్పుకోవడానికి ఏమీ లేవు

## మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుంది..జోగు రామన్న






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కాంగ్రెస్ బిజెపిలో చెప్పుకోవడానికి ఏమీ లేవని, కంగ్రాట్స్ 6 గ్యారంటీలు,, పాయల్ శంకర్ సంవత్సరానికి 5వేల ఉద్యోగాలు పట్టణంలో ఎవరికైనా అందాయా అని ప్రశ్నించారుబిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పట్టణ స్థాయి సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా పాల్గొని కౌన్సిలర్ ఎన్నికలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు... ఎన్నికల్లో గడపగడపకు తిరుగుతూ బాకీ కార్డు తో పాటు , కాంగ్రెస్ ఇచ్చిన హామీలు గుర్తు చెయ్యాలన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణ అభివృద్ధి సాధించగలిగామన్నారు, బీటీ రోడ్లు, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, జంక్షన్లో ,,కుడళ్ళ వద్ద ప్రముఖుల విగ్రహాల చౌక్ ల వద్ద సుందరీ కరణ, హైమాస్ లైట్లతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవడం తో పాటు హరిత హర కార్యక్రమం, పట్టణ ఆరోగ్య సంరక్షణకై, ఓపెన్ జిమ్ము మరియు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసుకొని ప్రజల ముందు కనిపిస్తున్నాయి అన్నారు. అన్నారు......

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులుమీదగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇచ్చోడ మండలంలోని సాత్ నెంబర్ మాజీ సర్పంచ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండలంలోని సాత్ నెంబర్ మాజీ సర్పంచ్ చౌహాన్ రాందాస్ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులు మీదగా కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని ప్రతి పల్లె ప్రజా పాలనలో అభివృధి వైపు నడుస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!




చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన కేడీ!




అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సె ట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేషు మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎ క్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కొంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ ఒఇుకు..బెఇుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్ట్రం కాని రాష్ట్రం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపురాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి




సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్ గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.




# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!




ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com